# బతుకమ్మ

1 సెప్టెంబర్ 2024

## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



మీ గట్‌కి ఎన్ని గట్స్?!

మన ఆరోగ్యం నుంచి తెలివితేటల వరకూ చాలా అంశాలు గట్ బ్యాక్టీరియా మీదే ఆధారపడి ఉన్నాయని నమ్ముతున్నారు. ఇంతకీ ఏమిటీ గట్ బ్యాక్టీరియా? దీనివల్ల ఉపయోగాలేంటి? అది అస్తవ్యస్తమైతే తలెత్తే సమస్యలు ఏముంటాయి?... లాంటి విషయాలను వివరించే ప్రయత్నమిది!

8

7 ▸ నయా మాల్



14 ▸ అఖిల భారత కళాయాత్ర!



16 ▸ కథ..

24 ▸ జాయ సేనాపతి..



కార్వాన్ కబుర్లు

31


ఆత్మీయ వాక్యం

## మంగళవాద్యం ప్రజాకళ



**జానపదంలో** పుట్టి జన సామాన్యంలో పెరిగి సంస్కృతిలో భాగమై విరాజిల్లిన ప్రజాకళ మంగళవాద్యం. భారతీయ వైవాహిక వ్యవస్థలోనూ, ఆరాధనా విధానంలోనూ, ఉత్సవ సంప్రదాయాల్లోనూ మంగళప్రదమై వినిపించే మహోన్నత వాద్యసంగీతం ఈ మంగళవాద్య సంగీతం. అందునా దక్షిణాదిన ఏ ఇంట ఏ శుభం జరిగినా మొదట వినిపించేది మంగళవాద్యమే. ఈ కళలో నాదస్వరం ప్రధాన వాద్యం. అందులో పలికే కృతులకు అనుకూలంగా వినిపించే లయవాద్యం డోలు. రెండు నాదస్వరాలు రెండు డోళ్ళు ఒక శ్రుతి, ఒక తాళం కలిసి ఒక మంగళవాద్య బృందంగా (మేళం) ఏర్పడుతుంది. ఈ బృందం సమష్టి ఆలాపన నుంచి భారతీయ సంస్కృతే మేలుకుందంటే అతిశయోక్తి కాదు.

ఒకనాడు జానపదంలో ఆచార వ్యవహారాలకు సంప్రదాయ సంస్కారాలకు గుర్తుగా నిలిచిన మంగళవాద్యం హరికథ వంటి కళల్లాగే క్రమంగా సంప్రదాయ సంగీతం వైపు ప్రయాణించింది. పరిణామ క్రమంలో ఆ ప్రయాణం భాగమే అవుతుంది. క్రమంగా దైవదత్తమైన సంగీత ప్రక్రియగా రూపుదిద్దుకొంది. అంతేకాదు ప్రధాన కర్ణాటక సంగీత విధానంగా తన స్థానాన్ని పదిలపర్చుకొంది.

డోలువాద్యంతో ప్రారంభమయ్యే నాదస్వర సభలో మొదట తోం తోం తోం అని వినిపిస్తే అందు పరమేశ్వరుని డమరుక విన్యాసంలో పలికే ఓంకారం ధ్వనిస్తుంది. హిందూ ధర్మంలో ఓంకారం శుభసూచకం. సృష్టికి మూలం. అనాహత జన్యం. 'ఓంకారంచ పరబ్రహ్మాం, యావదోంకార సంభవః'.

నాదము, స్వరము అనే రెండు సంగీత ప్రధాన అంగాలను పేరులోనే నిలుపుకొందంటే వాద్యం సంగీత ప్రపంచంలో ఎంత గౌరవస్థానంలో నిలిచియున్నదో గమనించవచ్చు. అంతేగాక నాదోపాసనలో మిగిలిన తంత్రీ, సుషిర, ఘన వాద్యాలకన్నా ఉన్నత ప్రమాణాలు కలిగి ఉన్నది. మిగిలిన వాద్యాల కన్నా నాదపోషణ విషయంలో ఎక్కువ సాధన అవసరమైంది కూడా.

నాదస్వరం గొప్ప యోగసాధనం కూడా. ఊర్ధ్వముఖంగా ప్రాణవాయువును ప్రేరేపించి నాదాన్ని పూరించడంలోనూ వినడంలోనూ పొందగలుగు సౌభాగ్యం.

■ **డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు రాసిన వ్యాసం, తానా సౌజన్యంతో (ఆంధ్రభారతి నుంచి)**


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com